
Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com


నిజామాబాద్
కామారెడ్డి

సోమవారం, 09 సెప్టెంబర్ 2024
పేజీలు: 04



## భక్తులను ఆకట్టుకుంటున్న వెండి గణపతి

రాజంపేట, సెప్టెంబర్ 08, సూర్య మేజర్ న్యూస్






రాజంపేట మండల కేంద్రంలో హిందూదళ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వెండి గణనాథుడు చూపరులను ఆకట్టుకుంటుంది. వెండితో చేసిన గణనాథుని చూడడానికి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భారీగా భక్తులు తరలివస్తున్నారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు అధ్యక్షుడు దగ్గరి నరేష్ ప్రశాంత్, రాజేష్, సిద్దు, కిషోర్ బిట్టు, రాజశేఖర్, అనిల్, రవి ప్రశాంత్, ప్రేమ్, సాయి, భాను సంజీవ్, నరేష్, రవి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం వివిధ రూపాల్లో ఉండే గణపతిని ప్రతిష్ఠిస్తామన్నారు.

## భీమ్‌గల్ లో దొంగల అలజడి..

భీమ్‌గల్ సెప్టెంబర్ 8, సూర్య మేజర్ న్యూస్



భీమ్‌గల్‌లో దొంగలు అలజడి సృష్టిస్తున్నారు. ఇటీవల దొంగలు దేన్నీ వదలడం లేదు. దొంగలకు తాళం వేసిన ఇండ్లు, బడులు, గుడులు ఏవి చాలడం లేదనిపిస్తోంది. గత వారం క్రితం పట్టణంలోని ప్రభుత్వ స్కూల్ లో చొరబడిన దొంగలు పాఠశాల లోని ఫర్నిచర్ ధ్వంసం చేశారు. బీరువాలో ఉన్న చిల్లర ఎత్తు కెల్లారు. తాజాగా మజీద్ వద్ద ఉన్న నిఖిల్ కిరాణం షాప్ షట్టర్ ధ్వంసం చేసి షాప్ లోకి చొరబడ్డారు. షాప్ లోని చిల్లర డబ్బులు ఎత్తుకెల్లినట్టు షాప్ ఓనర్ దేవరశెట్టి రాజ ప్రసాద్ పోలీసులకు పిర్యాదు చేశారు. పిర్యాదు స్వీకరించిన పోలీసులు దొంగతనం జరిగిన తీరును పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు. దొంగల అలజడి ప్రజల్లో ఆందోళన కలిగిస్తుంది.

- రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.
- నిరుపేద మహిళకు మాజీ మార్కెట్ కమిటీ, వైస్ చైర్మన్ చేయూత
- మరోసారి మానవత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్
- వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావాలి
- నాసిరకంతో పిఓపి కూలిపోలేదు

(వివరాలు లోపలి పేజీలో....)

## నా దగ్గరకు ఎవరు రాకండి.

- నేను ఎప్పుడు పడి పోతానో నాకే తెలియదు..
- వంగిన విద్యుత్ స్తంభాల ఆవేదన.

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 08, సూర్య మేజర్ న్యూస్



నేనండీ., వంగిన విద్యుత్ స్తంభాన్ని, నా సోదర స్తంబాలు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో చాలా వున్నాయి. ఇంకొన్ని శిథిలావస్థలో వున్నాయి. రోడ్డు మధ్యలో వుండి వంగిపోయారు. కాబట్టి నా దగ్గరకు రాకండి. వస్తే తర్వాత మీ ఇష్టం అంటుంది కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోనీ పురపాలక కార్యాలయం వెనకాల వున్న వీధిలో ఓ విద్యుత్ స్తంభం. మొత్తం వంగిపోయి వుంది. దానితో అది ఎప్పుడు కూలిపోతుందో తెలియక కాలనీవాసులు క్షణం క్షణం భయం గుప్పిట్లో బ్రతుకుతున్నారు. గత కొన్ని నెలలుగా కాలనీకి విద్యుత్ సరఫరా చేసే స్తంభం కూలిపోయే ప్రమాదం పొంచివుందని, గట్టిగా గాలొస్తే చాలు కరెంటు స్తంభం కిందపడే అవకాశం ఉన్నదని కాలనీ వాసులు విద్యుత్ అధికారులకు మొరపెట్టుకున్నా కానీ, వారి మొరను ఆలకించే నాథుడెవరూ లేక,ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక దిక్కుతోచని స్థితిలో పడ్డారు.కరెంట్ స్తంభం పరిస్థితిని చూసి ప్రజలు ఆ వీధికి రావాలంటే భయపడి పోతున్నారు. తమ పిల్లలను ఆడుకోడానికి అటువైపు రాకుండా కాపాడుకుంటున్నారు. నిత్యం అటు నుండి వస్తూ పోయే విద్యుత్ సిబ్బందికి ఈ విషయం తెలిసి కూడా పట్టకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది.


## మంజీరా నీటితో ముంపుకు గురవుతున్న వరి పంటలు.

నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్ 08, సూర్య మేజర్ న్యూస్

సింగూర్ ప్రాజెక్టు నీటిని నిజాంసాగర్ ప్రాజెక్టు విడుదల చేస్తుండటంతో మంజీరా నది ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో మంజీరా నది పరివాహక ప్రాంతం కు చెందిన నాగిరెడ్డిపేట మండలంలోని పలు గ్రామాల వరి పంటలు ముంపుకు గురవుతున్నాయని రైతులు తెలిపారు. సింగూర్ ప్రాజెక్టు ద్వారా నిజాంసాగర్ ప్రాజెక్టులోకి అధికారులు నీటిని విడుదల చేయడంతో, పోచారం ప్రాజెక్టు పొంగి పొర్లుతూ అలుగు పారుతుండడంతో ఈ వరద నీరు మంజీరా నదిలో కలుస్తుండటంతో మంజీరా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో మంజీరా నది నీటి వల్ల మండలంలోని నాగిరెడ్డి పేట, చీనూర్, వెంకంపల్లి తదితర గ్రామ శివారులోని పలువురు రైతుల వరి పంట పొలాలు ముంపుకు గురవుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు ద్వారా వరద గెట్లు ఎత్తి దిగువకు అధికారులు నీటిని విడుదల చేస్తున్నప్పటికీ మంజీరా నదిలో నీటి ప్రవాహం ఏ మాత్రం తగ్గడం లేదని



దీంతో పంటలు ముంపుకు గురవుతున్నట్టు రైతులు తెలిపారు. వేలాది రూపాయలు ఖర్చు చేసి పంటలు సాగు చేయగా, ప్రస్తుతం వరి పంటలు పొట్ట దశలో ఉన్నాయని, నిలువు వరి పంటలు ముంపుకు గురవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు మరిన్ని గేట్లను ఎత్తి మరింత ఎక్కువగా దిగువకు నీటిని విడుదల చేసి మండలంలో వరి పంటలు ముంపుకు గురి కాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని మండలంలోని రైతులు కోరుతున్నారు.



ఉప్పొంగి ప్రవహిస్తున్న మంజీరా నది.



మంజీరా నీటితో ముంపుకు గురైన పంట.

# షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి.

సదాశివనగర్
సెప్టెంబర్ 08, సూర్య మేజర్ న్యూస్



సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామ శివారులోని హెూటల్ వద్ద టీ తాగడానికి ఆగిన రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ పిసిసి ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ ను కొంతమంది రైతులు కలిసి షరతు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని కోరారు. అందుకు స్పందించిన రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇప్పుడే హైదరాబాదులో ఆర్మూర్ ప్రాంత రైతులతో ప్రభుత్వ పెద్దలను కలవడం జరిగిందని తప్పకుండా రెండు లక్షల రుణమాఫీ అవుతుందని ఆ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. అంతేకాకుండా సహకార సంఘాల్లో ఆరు శాతం వడ్డీ రాయితీ తొలగించడం వల్ల దీర్ఘకాలిక రుణాలు కట్టక లక్షకు పది లక్షల అయ్యాయని వాటి విషయంలో కూడా న్యాయం చేయాలని రైతులు ప్రభుత్వ పెద్దలకు విజ్ఞప్తి చేయగా దానిపై కూడా త్వరలో ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారన్నారు. రైతులు కోరుకున్నట్లే షరతులేకుండా రెండు లక్షల రూపాయల రుణమాఫీ తప్పకుండా చేస్తారని ఈ విషయం లో రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు. సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడగల రాజేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ కాలాలి సాయా గౌడ్, జిల్లా గిరిజన నాయకుడు లింబాద్రినాయక్, కుప్రియాల్ బి ఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు సాకలి లింగం, బీజేపీ నాయకుడు చక్రధర్ గౌడ్, సురేష్ రెడ్డి తదితరులున్నారు.

# గ్రామాభివృద్ధి కమిటీ భూమిని కాపాడాలి: అఖిలపక్ష నాయకులు

బిక్కనూర్, సెప్టెంబర్ 08, సూర్య మేజర్ న్యూస్

పట్టణంలోని స్థానిక చర్చి ప్రక్కన నూతనంగా నిర్మిస్తున్న పెట్రోల్ బంకు సమీపంలో గతంలో గ్రామ అభివృద్ధి కమిటీ కొనుగోలు చేసిన భూమిని కాపాడా లని అఖిలపక్ష నాయకులు తీర్మానించారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడుతూ., గతంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అప్పట్లో బండి రాములు సర్పంచ్ గా, పి డి సి అధ్యక్షునిగా శని శెట్టి వెంకటేశం, ఉప సర్పంచ్ గా అందే దయాకర్ రెడ్డి, విడిసి క్యాషియర్ గా నరసింహారెడ్డి లు 10 గుంటల స్థలాన్ని కొనుగోలు చేసినట్లు, ఆ స్థలంలో రోడ్లు భవనాల అతిథి గృహాన్ని నిర్మించేందుకు అప్పట్లోనే



ప్రతిపాదనలు పంపినట్లు, దానికి అప్పటి మంత్రి , ప్రస్తుత ప్రభుత్వ సలహాదారు షబీర్ అలీ, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ వీడీసీ సభ్యులకు రోడ్లు భవనాల అతిథి గృహాన్ని నిర్మించేందుకు అంగీక రించాలని, కానీ ఇప్పుడు ఆ స్థలాన్ని కొందరు చదను చేశారని, వెంటనే చదును పనులను నిలిపివేయాలని చెప్పారు. గ్రామ అభివృద్ధి కమిటీకి సంబంధించిన భూమి విషయంలో సర్వే నంబర్ 1019 ని పూర్తి సర్వే చేసేంతవరకు ఎవరు కూడా అట్టి స్థలంలో ఎలాంటి ఫెన్సింగ్ పనులను చెపట్టవద్దని, గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అఖిలపక్ష నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తునికి వేణు, పెద్ద బచ్చాగారి నరసింహా రెడ్డి, మహిపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ తాటి పాముల లింబాద్రి, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ గంగల్లా భూమయ్య, మాజీ ఉపసర్పంచ్ అందే దయాకర్ రెడ్డి అఖిలపక్ష నాయకులు దుంపల మోహన్ రెడ్డి, సరస్వతి ప్రభాకర్, సుబ్బారావు, చలపతి, నర్మూల రామచంద్రం,, పొట్టి గిని లక్ష్మణ్, ఉప్పరి సాయిలు, అంబాల్ల మల్లేశం అఖిలపక్ష నాయకులు ఉన్నారు.

# పోచారం ప్రాజెక్టు వద్ద పర్యాటకుల సందడి. భారీగా తరలి వస్తున్న పర్యాటకులు.







పర్యాటకులతో కళ కళ లాడుతున్న ప్రాజెక్టు.

నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్ 08, సూర్య మేజర్ న్యూస్

కామారెడ్డి, మెదక్ జిల్లాల సరిహద్దులో ఉన్న పోచారం ప్రాజెక్టు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పూర్తి స్థాయిలో నిండి పొంగి పొర్లుతుండడంతో ఈ ప్రాజెక్టు అందాలను చూసేందుకు పర్యాటకులు భారీగా తరలివస్తున్నారు. ప్రాజెక్టును చూడటానికి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలతో పాటు మెదక్, హైదరాబాద్ తదితర దూర ప్రాంతాల నుంచి పర్యాటకులు వందలాదిగా తరలివస్తున్నారు. ఆదివారం సెలవు రోజు కావడంతో ప్రాజెక్టు కు పర్యాటకులు భారీగా తరలివచ్చారు. ప్రాజెక్టు పొంగిపొర్లు తుండడంతో ఈ అపురూపమైన దృశ్యాన్ని చూసెందుకు, ప్రాజెక్టు పరిసరాల ప్రకృతి అందాలను తిలకించడానికి పర్యాటకులు దూర ప్రాంతాల నుంచి తరలి వస్తున్నారు. ప్రాజెక్టు అలుగు పారుతుండటంతో అలుగు వద్ద పర్యాటకులు జలకాలాడుతూ, సెల్ఫీలు దిగుతూ, స్నానాలు చేస్తూ కేరింతలు కొట్టారు. పోచారం డ్యాం చుట్టూ పచ్చని అందాలను ఎంజాయ్ చేస్తూ ప్రకృతి ఒడిలో సేదతీరారు. పర్యాటకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ప్రకృతి అందాలను ఆస్వాదించారు. కుటుంబ సమేతంగా పిల్లాపాపలతో తరలివచ్చిన పర్యాటకులు పోచారం ప్రాజెక్టు ప్రాంగణంలో రోజంతా గడిపి విందులు, వినోదాలతో సందడి చేశారు, ప్రభుత్వం పోచారం ప్రాజెక్టు ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని , పర్యాటకులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని పర్యాటకులు కోరుతున్నారు.

# హాస్టల్ బిల్డింగ్ మార్చాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రుల రాస్తారోకో


బీబీపేట్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 08



బీబీపేట్ మండలంలోని జ్యోతిరావు పూలే బీసీ హాస్టల్ సమస్యలను పరిష్కరిం చకపోవడంతో విద్యార్థులతో కలిసి తల్లి దండ్రులు రోడ్డు ఎక్కారు. హాస్టల్ భవనం మార్చాలని కోరుతూ ఆదివారం బిబిపేట బాయ్స్ హాస్టల్ రోడ్డుపై రాస్తారోకో నిర్వ హించారు. వాహనాలు వెళ్ళకుండా రోడ్డు కు అడ్డంగా పడుకొని నిరసన తెలిపారు. పిల్లలు ఉండే హాస్టల్లో చాలా సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని, ఇదివరకు అధికారులకు హాస్టల్ భవనం విషయంలో మార్చాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసిన స్పందన లేదని అన్నారు. దానికి అధికారులు వచ్చి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించుకున్నారు.

# మండపాలలో కొలువుతీరిన లంబోదరుడు

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 08



కైలాసం నుండి బయలుదేరి, భూలోకానికి వచ్చిన గణనాథుడు, మండపాలలో వివిధ రూపాలలో లంబో దరుడిగా కొలువుదీరాడు. శనివారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని రెంజల్ మండలంలోని ఆయా గ్రామాలలో లంబోదరుని ఊరేగింపులు చేపట్టి వీధుల్లో, ఆలయాలలో, వాడల్లో లంబోదరుడి కోసం వివిధ రూపాలలో మండపాలను ముస్తాబు చేసి గణ నాథుని కొలువు చేసి, భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్ర మాలను నిర్వహించారు. 9 తొమ్మిది రోజుల నుంచి 11 రోజులపాటు లంబోదరుడికి ప్రతిరోజు పూజ కార్యక్రమం నిర్వహిస్తూ, నైవేద్యాలను సమర్పిస్తూ, భజన కీర్తనలతో, మండపాల వద్ద అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమాలు చేపడుతూ వినాయక నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తారు ఈ వేడుకలలో గ్రామ అభివృద్ధి కమిటీ నిర్వాకులు, గ్రామ పెద్దలు, యువతీ, యువకులు, చిన్నారులు మహిళలు పాల్గొన్నారు.

# రెండవ రోజు వికట వినాయకుడి రూపంలో పూజలందుకున్న గణనాథుడు

## చాకలి ఐలమ్మ యూత్ ఆధ్వర్యంలో గణనాథుని ప్రత్యేక పూజలు

బిచ్కుంద, సెప్టెంబర్ 08, సూర్య మేజర్ న్యూస్





గణేష్ చవితి ఉత్సవాల్లో భాగంగా శనివారం మొదటి రోజు కొలువుదీరిన భక్తిశ్రద్ధలతో భక్తుల అండదండల మధ్య కొలువుదీరిన గణనాథులు రెండవ రోజు అయినటువంటి ఆదివారం వికట వినాయకుడి రూపంలో భక్తులు గణనాథుని భక్తిశ్రద్ధలతో కోలుసుకొని ప్రత్యేక పూజలను నిర్వహించుకున్నారు పూజల్లో భాగంగా బిచ్కుంద మండల కేంద్రంలోని స్థానిక చాకలి ఐలమ్మ యూత్ ఆధ్వర్యంలో రజక సంఘం యువకులు పెద్దలు పెద్ద ఎత్తున గణనాథునికి పూజలు జరుపుకోవడంలో భాగంగా ప్రత్యేక అలంకరణలతోనూ పూజించి ప్రత్యేక నైవేద్యాలను సమర్పించి తీర్థ ప్రసాదాలను స్వీకరించి భక్తిశ్రద్ధలతో కుటుంబ సమేతంగా పూజలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో రజక సంఘం సాకలి ఐలమ్మ యూత్ సభ్యులు రాజు ,గంగాధర్, రమేష్ ,సాయిలు అనిల్ కుమార్, విట్టల్, బాబు, వీరేశం, కొనింటి విట్టల్ జ్ఞానేశ్వర్ నాగేష్ మరియు రజక సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# వినాయకుని వద్ద అక్షరభ్యాసం.

**భీమ్‌గల్, సెప్టెంబర్ 08, సూర్య మేజర్ న్యూస్**



భీమ్‌గల్ మండలంలోని పల్లికొండలో హవా యూత్ ఆధ్వర్యంలో వినాయకుడిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వినాయకుని వద్ద రెండవ రోజు చిన్నారి బాల, బాలికలకు అక్షరాభ్యాసం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లి, తండ్రులు పాల్గొని తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. హవా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం లో అక్షరాభ్యాసం చేయించడం సంతోషంగా ఉందని యూత్ సభ్యులు పేర్కొన్నారు. వినాయకుని వద్ద భక్తి ప్రవుత్తులతో కూడిన ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో యూత్ సభ్యులు పిట్ల రంజిత్, గోరుమంతుల రోహన్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి


**రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 08**




పండుగలను ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని బోధన్ రూరల్ సీఐ నరేష్ అన్నారు. ఆదివారం రెంజల్ మండలంలోని నీలా గ్రామంలో శాంతి కమిటీ సమావేశాన్ని రెంజల్ ఎస్సై సాయన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., వినాయక నిమజ్జన శోభా యాత్రలను ప్రశాంతవంతమైన వాతావరణంలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జరుపుకోవాలన్నారు. మైనార్టీ సోదరులకు కూడా రాబోయే పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. ఇరువర్గాలు వారు కూడా పండుగలను ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. మండపాల వద్ద నిర్వాకులు తప్పనిసరిగా ఉండాలని, భక్తులతో పూజ కార్యక్రమం నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయిలు, ఇరు వర్గాల పెద్దలు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావాలి

**బోధన్, సెప్టెంబర్ 08, సూర్య మేజర్ న్యూస్**



ఆపన్న హస్తులకు బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరీ సుదర్శన్ రెడ్డి అండగా నిలిచారని డీసీసీ డెలిగేట్ బి. గంగాశంకార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాషా మొయినుద్దీన్ లు అన్నారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో తాలూకా రైస్ మిలర్స్ సహ కారంతో ఖమ్మం వరద బాధితుల సహా యార్థం 100 క్వింటాళ్ల బియ్యం పంపిణీకి ఆదివారం బోధన్ నుంచి పంపించారు. ఈ సందర్భంగా గంగా శంకర్ మాట్లాడుతూ., భారీ వర్షాల కారణంగా ఖమ్మం జిల్లాలో అనేక మంది నిరాశ్రయులయ్యారని గుర్తుచేశారు. నిరాశ్రయులైన వారిని ఆదుకునేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మానవతా దృక్పథంతో 100 క్వింటాళ్ల బియ్యం నిరాశ్రయులైన వారికి అందించేందుకు నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషమని, ఎమ్మెల్యేకు బోధన్ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై.నరేందర్ రెడ్డి, బోధన్ పట్టణ అధ్యక్షుడు పాషా మొయినుద్దీన్, ఏ జి పి మహమ్మద్ గౌసుద్దీన్, కౌన్సిలర్ లు తూము శరత్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, మీర్ ఇలియాస్ అలీ, ఇమ్రాన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీల శంకర్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తలారి నవీన్, నాయకులు నాగేశ్వర రావు, అంకు దామోదర్ రెడ్డి, ఆదినారాయణ, మందర్గన రవి గడ్డం రమేష్, రామ కృష్ణా రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు సాంబిరెడ్డి, కిషోర్ ఇనాని, శివాలయం చైర్మన్ హరికాంత్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 08**





ఒక ఇంట్లో 4.5 తులాల బంగారం ఆభరణాలు, మరొకరి ఇంట్లో నుంచి నగదు అపరించకపోయారు. మాచారెడ్డి గ్రామంలో ఈ చోరీ జరిగింది. దేవలక్ష్మి తన ఇంటికి తాళం వేసి కూతురుతో భువనగిరి లోని బంగారు లింగం దేవస్థానంనకు ఈ నెలలో వెళ్లి దర్శనం ముగించు కొడానికి శనివారం మధ్యాహ్నం ఇంటికి వచ్చారు. దంతో తలపులు తెర్చి ఉండడంతో గమనించ్చారు. బీరువా పగులగా గొట్టి బట్టలు చిందారా వందరగా పడ వేశారు. బీరువాలో దాచి ఉంచిన నాలుగున్నర తులాల బంగారం నగలు, 20 తులాల వెండి ఆభరణాలు చోరీ కి గురైయాయి. మరో ఇంటి నుండి నగదు అపహారిచుకుపోయారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా క్లూస్ టీం ను రప్పించి వేలిముద్రలు సేకరించారు. భాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అనిల్ కుమార్ తెలిపారు.

# అంబేద్కర్ డివిజన్ కమిటీ ఏర్పాటు..





**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 08, సూర్య మేజర్ న్యూస్** : ఎల్లారెడ్డి డివిజన్ కమిటీ నీ ఏర్పాటు చేసినట్లు డివిజన్ ఇంచార్జీ బిట్ల సురేందర్ తెలిపారు. ఆదివారం ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి డివిజన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని నియోజకవర్గ ఇంచార్జి బిట్ల సురేందర్ తెలిపారు. డివిజన్ అధ్యక్షులు గా మర్లు సాయిబాబా, ఉపాధ్యక్షులుగా పర్మల్లరాజు, కొక్కుల దత్తు, మార్ల సాయిలు, చినూర్ సాయిలు, ప్రధాన కార్యదర్శి జీవన్, కోశాధికారి రొడ్డ సాయిబాబులను ఎన్నుకున్నమని తెలిపారు. ఆయన మాట్లాడుతూ., త్వరలో మండల, పట్టణ కమిటీలు వేయడం జరుగుతుందనీ తేదీలను ప్రకటిస్తామనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ నిర్వాహకులు జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి మల్లన్న,జిలా అధ్యక్షులు గంగాధర్, బిడి యస్ యఫ్ నాయకులు, విఠల్, యాదయ్య( టీచర్)జిల్లా ఉపాధ్యక్షుడు అట్కారి బబ్లూ, వెంకటయ్య, లింగం పల్లి తాజా మాజీ సర్పంచ్ బండి రాజయ్య, ముదాం సాయిలు, బుపతి, సంగయ్య, కుసులకంటి సాయిలు, కొంగటి సంజీవ్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ కూరెళ్ల శ్రీధర్ జన్మదిన వేడుకలు.

**ఎడపల్లి, సెప్టెంబర్ 08, సూర్య మేజర్ న్యూస్**





తాజా మాజీ వడ్డేపల్లి సర్పంచ్ మరియు దిశ కమిటీ మెంబర్ బోధన్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ కూరెళ్ల శ్రీధర్ జన్మదిన వేడుకలను ఎడపల్లి మండల భాజపా పార్టీ శ్రేణులు జానకంపెట్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల భాజపా పార్టీ అధ్యక్షులు కొల ఇంద్రకరణ్ మాట్లాడుతూ., శ్రీధర్ ఓ చిన్న మారుమూల గ్రామంలో జన్మించి చిన్న స్థాయి కార్యకర్తగా రాజకీయంలో అడుగు పెట్టి, ఈ రోజు నియోజకవర్గ స్థాయిలో ఎదిగినందుకు అభినందిస్తూ, భవిష్యత్తులో ఇంకా ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆ భగవంతుని ప్రార్ధిస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు ఉన్న యువతకు శ్రీధర్ ఎంతో ఆదర్శంగా ఉండి తన అడుగుజాడల్లో నడుస్తున్నారని, ఈ జన్మదినం సందర్భంగా ఎడపల్లి మండలంలో ఉన్న 17 గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో 60 వేల రూపాయల విలువ గల గ్రీన్ బోర్డులను పంపిణీ చేసారని, ఇలాగే మరెన్నో సేవ కార్యక్రమాలు చేపడుతూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ., తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ వేడుకల్లో పాల్గొన్నా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని మండల బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్చార్జులు, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎడపల్లి స్థానిక ఉద్యోగులసంఘం ఆధ్వర్యంలో
## మట్టి గణపతి విగ్రహాల పంపిణీ.

ఎడపల్లి, సెప్టెంబర్ 08, సూర్య మేజర్ న్యూస్

స్థానిక ఉద్యోగుల సంఘం -ఎడపల్లి ఆధ్వర్యంలో జరిగిన మట్టి వినాయక ప్రతిమల ఉచిత పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్లయ్య యాదవ్, ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ పాల్గొన్నారు. ముందుగా సంఘ అధ్యక్షుడు పి.రాజలింగం మాట్లాడుతూ., సంఘ పూర్వాపరాలు వివరిస్తూ, సంఘం నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాలు తెలియజేస్తూ, మట్టి వినాయక ప్రతిమల ఉచిత పంపిణీ గత 11 సంవత్సరాలుగా నిర్వహించడం, విశేష స్పందన రావడం, ఈ కార్య క్రమం ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన సంగతి, పరిరక్షణ వలన కలిగే ప్రయోజనాలు, సమతుల్యత లోపిస్తే కలిగే నష్టాల పై అవగాహన కల్పిస్తూ, సభ్యులు, ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణారెడ్డి ప్రసంగిస్తూ., సంఘం నిర్వహించిన కార్య క్రమాలను అభినందిస్తూ, ప్రస్తుత పరిస్థితులలో పర్యా



వరణ యొక్క ఆవశ్యకత పై ప్రజలకు అవగాహన కల్పించారు. తర్వాత అతిథుల ద్వారా సుమారు 350 మట్టి గణపతి విగ్రహాల ను అందరికీ అంద జేశారు. అనంతరం సంఘ కార్యవర్గ సభ్యులు అతథులను సన్మానించి మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమం లో సంఘ సభ్యులు వై.కిషోర్ కుమార్, కె.సత్యనారాయణ, యస్.గంగాధర్, కల శంకర్, యస్.శ్రీ ధర్, యం.గంగమణి, యస్.రాధ(మెర్సీ) తదితరులు, గ్రామ పెద్దలు, విగ్రహాల గ్రహీతలు పాల్గొన్నారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

భీమ్‌గల్, సెప్టెంబర్ 08, సూర్య మేజర్ న్యూస్

ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి కోరారు. శనివారం భీమ్‌గల్ మండలం దేవక్కపేట్ గ్రామం లో వర్షాలకు నష్ట పోయిన పంటలను, కోతకు గురైన పొలాలను, ఇసుక మేటలు వేసిన భూములను



పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., వ్యవసాయానికి పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తున్న రైతులకు వర్షాలు తీవ్ర నష్టం తెచ్చి పెట్టాయని అన్నారు. ఇసుక మేటలు వేసిన, కోతకు గురైన భూములను సాగులోకి రావాలి అంటే ఎకరానికి రూ లక్ష ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. కురిసిన వర్షాలకు సోయా, మొక్క జొన్న, పెసర తదితర వాణిజ్య పంటలు చేతికి రాకుండా పోయినట్టు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే పంటల నష్టాన్ని అంచనా వేయించి రైతులకు ఎకరానికి పది వేయిల చొప్పున అందజేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, బీజేపీ మండల అధ్యక్షులు మహిపాల్, నాగార్జున రెడ్డి, ఏషాల గంగాధర్, భాశెట్టి శ్రీను తదితరులు ఉన్నారు.

# పిరమిడ్ స్పిచ్చువాల్ సొసైటీస్ మూమెంట్
## ఆధ్వర్యంలో శాఖాహార ర్యాలీ.

ఎడపల్లి, సెప్టెంబర్ 08, సూర్య మేజర్ న్యూస్

ఎడపల్లి మండలములోని కుర్నాపల్లి గ్రామంలో పిరమిడ్ స్పిచ్చువాల్ సొసైటీస్ మూమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అహింసాయుత మహాకరణ శాఖాహార ర్యాలీ ఆనందా ఆదివారము ధ్యాన జ్ఞాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కుర్నాపల్లి గ్రామానికి చెందిన పిరమిడ్ మాస్టర్ సాయినాథ్, మరియు గ్రామ జ్ఞాన బంధువులు ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జ్ఞానదాతగా మహేశ్వర మహా పిరమిడ్ ట్రస్టు పత్రీజీ వ్యక్తిగత సహాయకులు దామోదర మహాస్వామి విచ్చేశారు. ఈ సందర్భంగా దామోదర్ మహాస్వామి మాట్లాడుతూ., కుర్నాపల్లి గ్రామంలో అద్భుతంగా శాఖాహార ర్యాలీ నిర్వహించడం అభినందనీయమని, గ్రామాలు, మారుమూల ప్రాంతాల్లో సైతం ధ్యానం చేస్తూ,ఎంతో ఆనందంగా ఉంటున్నారు అన్నారు.ప్రతి ఒక్క మనిషి వారి జీవితంలో ధ్యానం చేసి శాఖాహారం భుజించడం వల్ల ఆనందంగా జీవిస్తారు అన్నారు. ఆనందంగా ఆరోగ్యంగా సంతోషంగా జీవించాలంటే



ప్రతి ఒక్కరూ శ్వాస మీద ధ్యాస పెట్టి ధ్యానం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు విశ్రాంత జిల్లా పంచాయతీ అధికారి బొడ్డు దయానంద్, కోశాధికారి సుఖాల లక్ష్మణ్, నల్ల గంగారెడ్డి, డాక్టర్ అమరవాజి శ్రీనివాస్, శేఖర్ రెడ్డి, పరిగి మోహన్, కొండ యాదయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్య క్రమానికి విచ్చేసిన సుమారు 1000 మంది ధ్యాన బంధువులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి నారు.

# మరోసారి మానవత్వం చాటుకున్న
## మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

బిక్కనూర్, సెప్టెంబర్ 08, సూర్య మేజర్ న్యూస్

మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మరో సారి తన మానవత్వాన్ని చాటుకు న్నాడు. మండలంలోని గుర్జకుంట బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త నిజాంపేట్ నర్సింలు ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ



ఎమ్మెల్యే గంప గోవర్ధన్ కు వివరించగా, వెంటనే స్పందించిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తక్షణ సహాయం కింద పదివేల రూపాయల నగదును గ్రామ పార్టీ నాయకులకు పంపించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ కందడి రమేష్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే పంపించిన డబ్బులను అందజేశారు. ఈ సందర్భంగా ఆపత్కాలంలో ఆర్థిక సహాయాన్ని అందజేసిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ కు గ్రామ పార్టీ నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# నాసిరకంతో పిఓపి కూలిపోలేదు

రాజంపేట, సెప్టెంబర్ 08, సూర్య మేజర్ న్యూస్

రాజంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో పిఓపి నాసిరకం పనులతో కూలలేదని, ఇటీవల భారీ వర్షాలకు తేమ వచ్చి కూలిందని కాంట్రాక్టర్ ఆంద్యాల రమేష్ తెలిపారు. శుక్రవారం సూర్య దినపత్రిక లో వచ్చిన వార్తకు ఆయన స్పందించారు. ఎక్కడ కూడ రైతు వేదిక లలో పిఓపి లేదని తాము ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాటు చేశామని, రైతు వేదికకు సంబందించిన ఇంక రెండు



లక్షల రూపాయలు రావల్సి ఉందని, 4 సంవత్సరాలు గడిచిన ఇంత వరకు డబ్బులు రాలేదని అన్నారు. నాటి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ప్రోత్సాహంతో పర్చీచర్ తీసుకోచ్చామని, కేవలం తేమ వచ్చి పిఓపి కూలిందని అన్నారు.

# నిరుపేద మహిళకు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చేయూత

బిక్కనూర్, సెప్టెంబర్ 08, సూర్య మెజర్ న్యూస్



పట్టణానికి చెందిన కుమ్మరి భాగ్య అనే మహిళకు చెందిన నివాసపు ఇల్లు భారీ వర్షాలకు పాక్షికంగా కూలి పోవడంతో, విషయం తెలుసుకున్న మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురం రాజమౌళి ఆదివారం ఇంటి పైకప్పు కోసం పాలిథిన్ కవర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పురం రాజమౌళి మాట్లాడుతూ., ప్రతి ఒక్కరూ ఆపత్కాలంలో ఉన్న వ్యక్తులకు తమ వంతుగా సహాయం అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా నిరుపేద మహిళకు ధనవంతుగా సహాయం అందజేసిన పురం రాజమౌళిని బాధిత మహిళ కుటుంబ సభ్యులు, పట్టణ వాసులు అభినందించారు.

# టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాయకులు.

భీమ్‌గల్, సెప్టెంబర్ 08, సూర్య మేజర్ న్యూస్



టీపీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను ఆదివారం భీమ్‌గల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొదిరే స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట రమేష్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అనంతరావు,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కోరాడి రాజు, వేముగంటి రాజేశ్వర్,అరిగెల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.